జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శనివారం | 23 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 5



- ఉపాధిహామీ పని చట్టరీత్యా కల్పించిన హక్కు
- పనుల జాతర-2025 కార్యక్రమంలో పూర్తయిన పనులు ప్రారంభించి, గ్రామసభ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఉపాధిహామీ పనుల క్రింద సమాజానికి, వ్యక్తులకు ఉపయోగపడే ఆస్తులను సృష్టించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.శుక్రవారం రఘునాథపాలెం మండలం బుడిదంపాడు గ్రామం లో జిల్లా కలెక్టర్ పర్యటించి పనుల జాతర–2025 కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,ఉపాధిహామీ క్రింద 3 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు అంగడాల నాగమణి కి చెందిన పౌల్ట్రీ షెడ్లు, 1 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు కేతినేని ద్రౌపది కి చెందిన క్యాటిల్ షెడ్డులను ప్రారంభించారు. లబ్ధిదారులకు ఉన్న వ్యవసాయం, ఎంత మేర భూమి ఉన్నది, ఏ ఏ పంటలు పండిస్తున్నది, రైతు భరోసా ఖాతాల్లో జమ అయిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంతో పాటు పశు సంపద ను పెంచితే అదనపు ఆదాయంతో, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని కలెక్టర్ తెలిపారు.అనంతరం బుడిదంపాడు గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఉపాధిహామీ క్రింద చేపట్టిన పనులలో పూర్తి అయిన పనులకు

మిగతా 2 లో...



# ఉపాధి హామీ క్రింద సామాజిక, వ్యక్తిగత ఆస్తులను సృష్టించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





# వాతావరణాన్ని సమతుల్యం చేసేది పచ్చదనమే ఎమ్మెల్యే రాగమయి.

**పచ్చదనం, పరిశుభ్రతలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే.**

**సత్తుపల్లి ఆగస్టు22 (ప్రజాజ్యోతి ):** పచ్చదనంతోనే వాతావరణం సమతుల్యం అవుతుందని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ నరసింహ ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా కాకర్లపల్లి రోడ్డు కు ఇరువైపులా మొక్కల నాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొక్కలు నాటినారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు వల్ల కాలాలు టైం కి రావడం లేదని, పచ్చదనాన్ని అంతరింప చేస్తున్నారని, దీనివలన విపరీతమైన కాలుష్యం,ఎండ వేడిమి అధికమవుతున్నాయని అన్నారు. పచ్చదనం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచి,పెద్ద చేస్తే భావితరాలకు పచ్చదనాన్ని బహుమానంగా అందించిన వారము

మిగతా 2 లో...

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు తుమ్మల యుగంధర్

- మంత్రివర్యులు తుమ్మల క్యాంప్ కార్యాలయం నందు ఇందిరమ్మ ఇళ్లు పట్టాలు పంపిణీ
- తుమ్మల యుగంధర్ కమర్తపు మురళీ దొడ్డ అశోక్ ఎంసీ చైర్మన్ హనుమంతరావు.



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యువ నాయకులు మన తుమ్మల యుగంధర్ అన్నారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్లోని 7వ డివిజన్, 22వ డివిజన్ కి చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పట్టాలను ఎంసీ చైర్మన్ హనుమంతరావు, తుమ్మల యుగంధర్ గారు,

మిగతా 2 లో...

# నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యం..

- అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.



**కారేపల్లి, ఆగస్టు 22, ప్రజా జ్యోతి:** వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండల పరిధిలోని గాదెపాడు గ్రామంలో 20 లక్షల రూపాయల ఎస్డిఎఫ్ నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని స్థానిక నాయకుల తో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను ఎనిమిది లక్షల కోట్ల అప్పులు చేసి సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల ఆశలకు అనుగుణంగా అన్ని హామీలను నెరవేరుస్తూ ముందుకు

మిగతా 2 లో...

# పాస్టర్లకు నవజీవన్ సాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీలింగ్ ఫ్యాన్లు పంపిణి





**రఘునాధపాలెం ప్రజా జ్యోతి :** నవజీవన్ సాక్షి ఫౌండేషన్ అధ్వర్యంలో రఘునాథపాలెంలో పవిత్ర హృదయం చర్చిలో నవ జీవన్ సాక్షి ఫౌండేషన్ వ్యవస్థపాకురాలు జ్యోత్స్న లాల్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన ఫాదర్ మాథ్యూ చేతుల మీదుగా మండలం లోని ప్రతి చర్చి కి సీలింగ్ ఫ్యాన్ లను అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా డొనేట్ చేసిన సంస్థ అధ్యక్షురాలు జ్యోత్స్న లాల్ సింగ్ నాయక్ మాట్లాడుతూ సేవా దృక్పదంతో 2012 లో స్థాపించబడ్డ ఈ సంస్థ ద్వార రక్త దాన శిబిరాలు , దుప్పట్ల పంపినిణి , ఆసుపత్రిలో ఆహార పొట్లాలు పంపిణి , ఆపదలో ఉన్న కుటుంబాలకు నిత్యావసరాల పంపిణి , మెడికల్ క్యాంప్లు లాంటి కార్యక్రమాలు చేస్తు ముందుకు వెళ్తున్నారు . ఆపదలో ఉన్నవారికోసం అందుబాటులో ఉండటమే లక్ష్యంగా పెట్టుకొని సమయానుసారంగా తన ధృఢ సంకల్పాన్ని నిర్వర్తిస్తు ముందుకూ సాగుతున్నారు . ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరగటానికి సహకరించిన ఫాదర్ అరుల్ , డానియల్ , శామ్యూల్ లకి అలాగే వచ్చిన పాస్టర్లు అందరికి నవ జీవన్ సాక్షి ఫౌండేషన్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు . ఈ సంస్థ ద్వారా ముందు ముందు ఇంకా మరెన్నో సేవా కార్యక్రమలు దేవుని కృపతో చేపడతామని పేర్కొన్నారు . ప్రభు దీవెనలు ఆశీర్వాదాలు ఎల్లవేళల్లో మీకు ఉంటాయని దినం దినం అభివృద్ధి చెందుతూ నిరుపేద ప్రజలకు సేవలందిస్తూ హక్కున చేర్చుకోవాలని ఫాదర్ లు సూచించారు .

# వినాయక మండపాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- విద్యుత్ శాఖ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసచారి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక వినాయక మండపాల నిర్వాహకులకు ,ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ విజ్ఞప్తివిద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు టీజీనపీడీసీల్ విద్యుత్ భద్రతా సూచనలను,వినాయక చవితి సందర్భంగావినాయక విగ్రహాలను కొనుగోలు చేసి మండపం వద్దకు నిమజ్జనం చేయుటకు తీసుకెళ్తున్న సమయంలో రోడ్డు వెంబడి ఉన్న విద్యుత్ లైన్ లను ఇంటర్నెట్ మరియు కేబుల్ వైర్లను తగలకుండా తీసుకు వెళ్ళేటట్టు చూసుకోవాలి.స్వయంగా విద్యుత్ తీగలను తొలగించే ప్రయత్నం చేయరాదు.తాత్కాలిక మండపాలలో విద్యుత్ వాడకం ఎక్కువగా ఉంటుంది.కాబట్టి చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుంది.తీసుకోవాల్సిన జాగ్రత్తలుఅధికారిక అనుమతిస్థానిక విద్యుత్ శాఖ నుండి తాత్కాలిక కనెక్షన్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.అనధికారిక కనెక్షన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకండి.స్థానిక విద్యుత్ శాఖ లైన్మెన్ సెల్ నెంబరు, సభ స్టేషన్ ఫోన్ నెంబరు ఉంచుకోవాలిసరైన వైర్లు, పరికరాలు ఐ ఎస్ ఓ మార్క్ ఉన్న సర్విస్ వైర్లు మాత్రమే వాడాలి.ఓవర్‌లోడింగ్ జరగకుండా తగినంత గేజ్ ఉన్నవైర్లను ఉపయోగించాలి.డామేజ్ అయిన వైర్లు, జాయింటింగ్ వైర్లు వాడకండి.సురక్షిత కనెక్షన్లుప్రతి కనెక్షన్‌కు ఎంసీబీ,మినిచర్ సర్క్యూరిటీ బ్రేకర్, ఎలకబ్ ఎర్త్ లీకేజీ సర్క్యూరిటీ బ్రేకర్ తప్పనిసరిగా ఉండాలి.ఎర్తింగ్ సరిగ్గా చేయాలి.లైటింగ్,అలంకరణలుఎల్ ఇడి లైట్లు వాడితే తక్కువ కరెంట్ తో ఎక్కువ వెలుగు వస్తుంది.ఫోకస్ లైట్లు, సీరియల్ సెట్స్ వైర్లు తడవకుండా చూడాలి.నీరు విద్యుత్ కలవకుండా జాగ్రత్త మండపంలో నీటి వర్షపు చుక్కలు,పంపులు,డెకరేషన్ల దగ్గర లైట్లు పెట్టకండి.విద్యుత్ పరికరాల దగ్గర నీటి పాత్రలు ఉంచకండి.జన సమూహం భద్రత విద్యుత్ బోర్డు,స్విచ్ బోర్డులు పిల్లలు లేదా భక్తులు తాకకుండా కవర్ పెట్టాలి.వినాయక విగ్రహాల తరలింపులో డీజే సౌండ్ సిస్టంలకు లైట్లు జనరేటర్ నుంచి మాత్రమే విద్యుత్తు వాడుకోవాలి ,రోడ్డు ప్రక్కన ఉన్న లైన్ల నుండి తీసుకోరాదు.అత్యవసర పరిస్థితుల కోసం మండపంలో ఫైర్ ఎక్స్టింగ్విషర్ లేదా ఇసుక బస్తాలు ఉంచాలి.విద్యుత్ షాక్ అయితే వెంటనే పవర్ ఆఫ్ చేయాలి.వెంటనే 108 అంబులెన్స్ కి సమాచారం ఇవ్వాలి.విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు 1912 కు లేదా 1800 4250028 కు సంప్రదించాలని తెలియజేశారు.

# విద్యార్థులకు ప్రత్యేక ఆధార్ నమోదు సెంటర్ ఏర్పాటు



**సత్తుపల్లి ఆగస్టు22(ప్రజా జ్యోతి ):** మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశేటి ఆదేశాల మేరకు సత్తుపల్లి ఎంఈఓ నక్క రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎంఈఓ కార్యాలయంలో ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు నూతన ఆధార్ నమోదు, ఆధార్ అప్డేట్ , ఆధార్ లో తప్పులను సరి చేయడం జరుగుతుందని విద్యార్థిని విద్యార్థులు, కొత్త ఆధార్ నమోదుకు జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ అప్డేట్ కు స్థానిక రెసిడెన్షియల్ సర్టిఫికెట్ అవసరమని విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి ఎం.ఈ.ఓ నక్క రాజేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# మాజీ ఎంపీటీసీ రామతులిశమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే దంపతులు





**తల్లాడ, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మాజీ ఎంపీటీసీ వేమిరెడ్డి రామతులసమ్మ మృతి చెందిన విషయం విధితమే. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ హాజరై ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామతులసమ్మ భర్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వేమిరెడ్డి కృష్ణారెడ్డిని మృతికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంత్యక్రియల్లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ నాయకులతో పాటు ఎమ్మెల్యే దంపతులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వారితోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు హాజరై ఆమెకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డిని ఓదార్చురూ. మండల వ్యాప్తంగా ఆమెను చూసేందుకు భారీగా ప్రజలు హాజరయ్యారు. ప్రజల కన్నీటి నయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. మృతురాలికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# ఉపాధి హామీ పనుల జాతర

- వంద రోజులు పూర్తి చేసిన కూలీలకి సన్మానం
- భూమి పూజలతో కొత్త పనులకు శ్రీకారం
- పాల్గొన్న ఎంపిడివో రూరావత్ రమాదేవి






**బోనకల్,ఆగస్టు 22,(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర–2 కార్యక్రమంలో భాగంగా మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో కొత్త పనులకు ఎంపిడిఓ రమాదేవి శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు,ముందుగా మండలంలోని రావినూతల గ్రామంలో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమాన్ని ఎంపీడీఓ రూరావత్ రమాదేవి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన(2) క్యాటిల్ షెడ్లను ప్రారంభోత్సవం చేసి వాటి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు,హార్టికల్చర్ (డ్రాగన్ ఫ్రూట్ ) వర్కు చెక్కులను స్థానిక రైతులకు పంపిణీ చేశారు,గ్రామంలో కొత్తగా క్యాటిల్ షెడ్లు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు,అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొనీ ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పూర్తి చేసిన ఉపాధి కూలీలు వికలాంగులకు,వయోజనులకు,మల్టీ పర్పస్ వర్కర్లను ఘనంగా సన్మానించారు,ఈ సంధర్బంగా ఎంపీడీవో రమాదేవి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రజలకు ఆర్థిక భద్రతను అందించే ముఖ్య పథకమని అన్నారు.పనుల జాతర కార్యక్రమంలో శుక్రవారం ఇంకుడు గుంత పనులతో పాటు మరికొన్ని పనులకు భూమి పూజ నిర్వహించినట్లు ఆమె తెలిపారు,ఈ సందర్భంగా గ్రామస్తులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో,ఎంపీఓ వివిఎస్ శాస్త్రి,ఏపీవో బసవోజు కృష్ణకుమారి,ఈసీ సత్యనారాయణ,రావినూతల గ్రామ పంచాయతీ కార్యదర్శి వినోద్,టెక్నికల్ అసిస్టెంట్లు,గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ లు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగస్టు 30న నేలకొండల్లి మండల కేంద్రంలో జరుగు వికలాంగుల చేయూత ఫెన్షన్ దారుల సన్నాహక సదస్సు





**నేలకొండపల్లి , ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం.నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు,రాయబారపు.మహేష్ అధ్యక్షుతన జరిగినా సమావేశంలోఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షులుమాదాసు.వెంకన్న మాదిగ,వి హెచ్ పి ఎస్ నేలకొండపల్లి మండల ఇంచార్జ్ కట్టేకోల వెంకటేశ్వరావు గౌడ్ మాట్లాడుతూ,ఈనెల 30న నేలకొండపల్లి మండల కేంద్రం శ్రీకర ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10:00గంటల కు వికలాంగులు వృద్ధులు వితంతువుల చేయూత పింఛన్ దారుల మహాగర్జన సన్నాహక సదస్సు కు ముఖ్య అతిథిగా పద్మ మంద.కృష్ణ మాదిగ హాజరు కనున్నారు,తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రివర్యులు. రేవంత్ రెడ్డి,ప్రభుత్వం వికలాంగులకు 6000లు,మరియు,వృద్ధులకు,వితంతులకు,త,గీత బీడీ కార్మికులకు,4000 ఇతర చేయూత పెన్షన్ల ను ఎన్నికల ముందు చేసిన వాగ్దానం ప్రకారం తక్షణమే అమలు చేయాలనీ కోరుతూ,సెప్టెంబర్ 09న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల మహాగర్జన,విజయవంతానిఆగస్టు 30.న నేలకొండపల్లి మండలం కేంద్రంలో ఉదయం 10:00 గంటలకు జరిగే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహాగర్జన సన్నాహక సదస్సును నాచేపల్లి గ్రామం నుంచి అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోవిహెచ్,పిహెచ్,నాయకులు,సోమపొంగుదేవసహాయం.సోమపోంగు.బాబురావు,మాజీ,ఎంపీటీసీ,పల్లెపోంగు.నాగభూషణం,కాలపోంగు.బాబు(టైషన్)ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవపేతంగా టీసీసీ 11వ వార్షికోత్సవం సభ

- హాజరైన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్
- దిశానిర్దేశం చేసిన వ్యవస్థాపక అధ్యక్షులు డేవిడ్ సుదర్శనం





**తల్లాడ(పెనుబల్లి), ఆగస్టు 22 (ప్రజా జ్యోతి ) :** తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ 11వ వార్షికోత్సవం శుక్రవారం వివిఎం బంజరలో ఘనంగా నిర్వహించారు. టిసిసి వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ డేవిడ్ సుదర్శనం ఆధ్వర్యంలో ఈ వేడుకలు వైభవపీతంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రా ష్ట్ర నాయకులు డాక్టర్ దయానంద్ హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. దయానంద్ మాట్లా డుతూ టీసీసీ వార్షికోత్సవాన్ని ఇలా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. క్రైస్తవుల సమస్యలు పరిష్కారం కోసం ప్రభు త్వం కృషి చేస్తుందన్నారు. తొలుత బిషప్ సుదర్శనం మాట్లాడుతూ టిసిసి ద్వా రానే క్రైస్తవుల సమస్యలు పరిష్కారం అయ్యాయని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కూడా క్రైస్తవుల సమస్యలపై పోరాటాలు, పరిష్కారానికి తగిన ఏర్పా ట్లు చేస్తామన్నారు.సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ బాబు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కమిటీ సభ్యులు క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముత్తారంలో పోలీస్ శాఖ అవగాహన సదస్సు

- మేము మీకు సేవ చేయడానికి ఉన్నాము --ఎస్సై గుమ్మడి హరిత
- గ్రామంలో దొంగతనాలపై దృష్టి సారించాలి ముత్తారం గ్రామ ప్రజలు

**ముదిగొండఆగస్టు22 (ప్రజా జ్యోతి):** మండలంలోని ముత్తారం గ్రామ పరిధి లోని ఎస్ హెచ్ ఓ సీఐ వడ్డేపల్లి మురళి ఆదేశాల మేరకు ఎస్సై గుమ్మడి హరిత ఆధ్వర్యంలో శుక్రవారం సైబర్ నేరాల గురించి, ముత్తారం గ్రామ ప్రజలకు, యువతకు అవగాహన కల్పించారు.ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని సైబర్ నేరాలతో చాలామంది మోసపోతున్నారని తెలిపారు. మోసాలకు గురికాకుండా పోలీస్ చేత సైబర్ నేరాల పట్ల ఉండవలసిన జాగ్రత్తల గురించి గ్రామంలో అవగాహన కల్పించారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఉంచుకునే విధంగా గ్రామ అభివృద్ధి కమిటీ నిర్మించుకోవాలని తెలిపారు , ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి, వినాయక చవితి వస్తున్న సందర్భంగా ఈ గొడవలు లేకుండా గ్రామం ప్రశాంతంగా ఉండాలి, యువత గంజాయి మత్తులో, మద్యం మత్తులో గాని బహిరంగంగా కనపడితే పోలీస్ శాఖ వారి 1909,100 నెంబర్లకు కాల్ చేస్తే మేము అందుబాటులోకి వచ్చి అరికడతామని తెలియజేశారు. దొంగతనంగా మోటర్లు పాటు ఇంకా ఏ విధమైన దొంగతనాలు జరిగిన పోలీస్ శాఖకు తెలియజేయగలరని,మీకు మేము చేవ చేయడానికి ఉన్నాము అని ఎస్సై గుమ్మడి హరిత తెలిపారు. గ్రామ ప్రజలు, యువత మా గ్రామం నుండి ఇసుక రాత్రి, పగళ్ళు విపరీతంగా తిరుగుతున్నాయి, రైతుల యొక్క మోటార్లు, కరెంటు వైర్లు, దొంగతనానికి గురి అవుతున్నాయని, గ్రామాలలో జరిగే నష్టపోయే విషయాల పట్ల పోలీస్ శాఖ దృష్టి సారించాలని ఎస్సై గుమ్మడి హరితకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఏఎస్ఐలు,శ్రీనివాసరావు, సాంబశివరావు, కానిస్టేబుల్స్ భీంజి, అంజయ్య, కృష్ణ, శివ, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.



# గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయలతో వ్యవసాయ క్షేత్రంలో ముచ్చటించిన విలేకరులు

- ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా "ప్రెస్ క్లబ్" తిరుమలాయపాలెం



**తిరుమలాయపాలెం, ఆగస్టు 22, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాముల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనతో ముఖాముఖి సమావేశం నిర్వహించగా, పలు రాజకీయ, ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలు చర్చకు వచ్చాయి. రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తన రాజకీయ జీవితంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నానని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రి తనను ఎంతో ఆదరించారని తెలిపారు. వారి గుర్తింపు నాను ఎప్పటికీ మరిచిపోలేనిది. వారికి జీవితాంతం నేను రుణపడి ఉంటాను. ఇకపై జీవిత కాలం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కొన సాగుతాను అని ఆయన స్పష్టం చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలపై మాట్లాడుతూ రిజర్వేషన్ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోందని, ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలిస్తోందని అన్నారు. త్వరలోనే కీలక నిర్ణయాలు వెలువడతాయని తెలిపారు. రైతుల కోసం పంట సబ్సిడీలు, వికలాంగులు, వితంతువుల పెన్షన్లు, పేదల కోసం ఇళ్లు, గిడ్డంగుల విస్తరణ వంటి పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు. ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ఘనమైనవే అవుతాయి. రైతు, కూలి, పేద, మధ్యతరగతి ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకుంటాం. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజీ ఉండదు అని రాయల నాగేశ్వరరావు ధృడంగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా తిరుమలయపాలెం. అధ్యక్షులు ఫసలాది సత్యనారాయణ, కార్యదర్శి పప్పుల శ్రీను, పోలే పొంగు నాగరాజు, ఉబ్బని సుందర్ రావు, ప్రచార కార్యదర్శి గుజ్జా రామకృష్ణ, ఎటెల్లి నాగరాజు, పదముత్తుం కనకరా జు, గాదరి బాబు, మేకల నాగరాజు, వెంకటే, కామల్ల వీరయ్య, సురేష్, గాదరి వెంకన్న, కూరపాటి ఉపేందర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిజాన్ని నిర్భయంగా ప్రపంచానికి చాటి చెప్పిన అమరవీరుడు

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి
- షోయబుల్లా ఖాన్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ప్రముఖులు



**తిరుమలాయపాలెం, ఆగస్టు 22, ప్రజా జ్యోతి :** నిజాన్ని నిర్భయంగా తన వార్తల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన ధైర్యశాలి, అమరవీరుడు షోయబుల్లా ఖాన్ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి అన్నారు. వివరాల్లోకి వెళితే తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు( శుభ్రవీడు) గ్రామవాసి అయినటువంటి. షోయబుల్లా ఖాన్ వర్ధంతి సందర్భంగా సోయాబుల్లా ఖాన్ ప్రతిమకు పూలదండలు వేసి శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించిన. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, ప్రముఖులు. ఈ సందర్భంగా నరేష్ రెడ్డి మాట్లాడుతూ షోయెబుల్లా ఖాన్ విద్యాభ్యాసం పూర్తిచేసుకున్నాకా జీవితాన్నంతా పత్రికావృత్తిలో గడిపారు. షోయబుల్లాఖాన్ రచనా జీవితం తాజ్వీ పత్రికలో ప్రారంభమైంది. నిజాం నిరంకుశత్వాన్ని వ్యతిరేకిస్తూ, ఖాసిం రజ్వీ దురాగతాల్ని ఖండిస్తూ విశ్లేషణాత్మక కథనాలు రచించారు. అటువంటి రచనల్ని ప్రచురిస్తున్న కారణంగా నిజాం ప్రభుత్వం తాజ్వీ పత్రికను నిషేధించింది. ఆ సమయంలోనే ప్రసిద్ధ కాంగ్రెస్ నాయకుడు ముందుముల నరసింగరావు సంపాదకత్వంలో వెలువడుతున్న ఇమ్రోజు పత్రికలో ఉప సంపాదకునిగా బాధ్యతలు చేపట్టారు. ఇమ్రోజు పత్రిక కూడా నిజాం నిరంకుశత్వాన్ని విధానపరంగా విభేదించింది. అప్పటికే ముమ్మరంగా తెలంగాణా సాయుధ పోరాటం జరుగుతోంది. ఆ సందర్భంలో రయ్యత్ పత్రికలో నిజాం ప్రభుత్వం అమలుచేస్తున్న దమనకాండ, ప్రజాఉద్యమాన్ని అణచివేసేందుకు రజ్వీని ఉసిగొలుపుతున్న పద్ధతులను వ్యతిరేకిస్తూ రచనలు చేశారు. ఆ పత్రికను కూడా నిజాం ప్రభుత్వం నిషేధించింది. అయినను ప్రాణాలు కూడా లెక్క చేయకుండా ధైర్యంగా నిజాలను నిర్భయంగా పత్రికా రంగంలో ప్రపంచానికి చాటి చెప్పిన మహా ఘనుడు షోయబుల్లా ఖాన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ లు మందడి ఇజ్రాయెల్, సంగబత్తుల సుమన్ రెడ్డి, భూక్యా వీరన్న, సీఐటీయూ మండల కన్వీనర్ వశపొంగు వీరన్న, మాజీ వర్డ్ మెంబర్స్ యలమంద, సతీష్, మల్లయ్య, సత్యం, వీరన్న, రవికాంత్ రెడ్డి, గండమళ్ళ సుందర్ రావు, కూరపాటి విజయ్ కుమార్, బట్టి రమేష్, మెట్టు అంజనేయులు, లింగయ్య, లాలయ్య, వెంకటేశ్వర్లు, బాలరాజు, సత్యనారాయణ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా పథకం ప్రారంభం



**సత్తుపల్లి ఆగస్టు22(ప్రజా జ్యోతి ):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇందిరా మహిళాశక్తి– ఉపాధి భరోసా పథకం కింద లబ్ధిదారులు పూర్తిచేసిన నిర్మాణాలను సత్తుపల్లి ఎంపీడీవో ఆర్సీహెచ్ నాగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ముందు గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన సభలో ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆయా పథకాల కింద కోళ్ల షెడ్లు, ఇంకుడు గుంతలు, పశువుల షెడ్ల పథకాలకు అర్హత ఉన్న ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవాలన్నారు. గంగారం అభివృద్ధి ప్రదాత, కాంగ్రెస్ యువజన నాయకులు దాసరి మధుమోహనరెడ్డి (మధుబాబు) మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అనేక అభివృద్ధి పథకాలను అర్హత ఉన్న ప్రతి కుటుంబం అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు. ఆయా పథకాలపై గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని మధుమోహనరెడ్డి కోరారు. 2024–25 సంవత్సరంలో ఎక్కువ పనిరోజులు పనిచేసిన దివ్యాంగులకు ఉత్తమ ఎంపీడబ్ల్యూకు, స్వచ్ఛందంగా మొక్కలు పెంచిన వారిని గ్రామసభలో సన్మానించారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో బాబురావు, పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి, ఈజీఎస్ నాగవేణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముదిగొండలో ఉపాధి హామీ పనుల జాతర



**ముదిగొండ ఆగస్ట్ 22 (ప్రజాజ్యోతి ):** ముదిగొండ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనుల జాతరలో భాగంగా ముదిగొండలో పశువుల షెడ్డు ప్రా రంభించి చెక్కు అందజేశారు అనంతరం న్యూ లక్ష్మీపురం లో నర్సరీలో పని చేసే గ్రామ పంచాయితీ వర్కర్ రవీందర్, వన సేవ వెంకన్న ను సన్మానించి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం పని కల్పిస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు దేగల సురేష్,రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉసికల రమేష్, మహ్మద్ అజ్గర్ పాల్గొన్నారు.



# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను వెంటనే పూర్తి చేయాలి : ఏఎన్ఆర్ఆఈ జిఎస్ జాయింట్ కమిషనర్ కే కృష్ణ



**నేలకొండపల్లి ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంయుద్ధప్రాతిపధిక పనులు వెంటనే,పూర్తి,చేయాలి. ఎన్ఆర్ఆజీఏస్ జాయింట్ కమీషనర్ కృష్ణ.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను వెంటనే పూర్తి,చేయాలని,ఎన్ఆర్ఆఈజీఏస్ జాయింట్ కమీషనర్,కె.కృష్ణ,సూచించారు.మండలం లోని మోటాపురం గ్రామంలో శుక్రవాంర ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు.ఉపాధి నిధులతో నిర్మించిన పనులను ప్రారంభించారు. కొత్తగా మంజూరైన వారికి అనుమతి పత్రాలను అందించారు.ఈజీఏస్ పనుల ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.పనుల సంఖ్య, వంద రోజులు పని పూర్తి చేసిన కూలీలు ఎంత మంది,వారికి చెల్లింపులు తదితర విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ – పథకం పనులతో ప్రతీ పల్లె రహదారులను పూర్తి చేస్తున్నట్లు,తెలిపారు. పనుల విషయంలో క్వాలీటీలో ఎలాంటి తేడాలు జరగవద్దని సూచిం చారు. పనుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కొత్తగా మంజూరైన పనులను వెంటనే ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. పనుల పై అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీవో ఏపీడీ శ్రీదేవి, ఎంపీడీఓ యం.యర్రయ్య,మండల పంచాయతీ అధికారి శివ, ఈజీఏస్ ఏపీవో ఆర్.సునీత,ఈసీ శేషగిరిరావు తధితరులు పాల్గొన్నారు.

# ఈఎంఆర్ఐ లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలి



**నేలకొండపల్లి ప్రజా జ్యోతి :** ఖమ్మం ఉమ్మడి జిల్లా మేనేజర్ శివకుమార్. ఈ.ఎం.ఆర్.ఐ.హైద్రాబాద్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సర్వీసెస్ ఫౌండేషన్ లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ తెలిపారు.మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్ (108 ఈయంటీ) 102 (అమ్మవడి) కెప్టెన్ (డ్రైవర్) ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తిగల పురుషుల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు.ఈయంటీ కి బీఎస్సీ లైఫ్ సైన్స్,బీఎస్సీ నర్సింగ్,జీఎన్ఎం,బీఎస్సీ, ఎంఎల్టీ,బీఫార్మసీ ఉండాలని అన్నారు.డ్రైవర్ కు పదో తరగతి పాసై ఉండాలి,5.4 ఎత్తు అంగుళాలు. 22 సంవత్సరాల నుంచి 35 –సంవత్సరాలు ఉండాలన్నారు. లైసెన్స్ 3 సంవత్సరాలు అనుభవం... ఎల్యంఈ బ్యాడ్ కలిగి ఉండాలని అన్నారు.వీరికి ఈ నేల,ఎంఎల్టీ, బీఫార్మసీ ఉండాలని అన్నారు.డ్రైవర్ కు పదో తరగతి పాసై ఉండాలి,5.4 ఎత్తు అంగుళాలు,22 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాలు ఉండాలన్నారు. లైసెన్స్ 3 సంవత్సరాలు అనుభవం.ఎల్యంఈ బ్యాడ్జ్ కలిగి ఉండాలని అన్నారు.వీరికి ఈ నెల 25న హైద్రాబాద్ లో జరిగే ఇంటర్వ్యూలకు హజరు కావాలని కోరారు. 9010251025, 9154918117, 9989458588 30 ను సంప్రదించాలని కోరారు.

# లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను కొనుగోలు చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలి
- ప్రతి పాడి పశువుకు బీమా సౌకర్యం కల్పించాలి
- పాడి పశువుల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను కొనుగోలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ శుక్రవారం పాడి పశువుల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ప్రస్తుతం మొదటి విడతలో 125 సభ్యులకు 2 పశువులు చొప్పున పాడి పశువులు కొనుగోలు చేస్తున్నామని అన్నారు.పాడి పశువుల కొనుగోలు కోసం కొనుగోలు కమిటి లబ్దిదారులతో కలిసి వెళ్ళాలని, అక్కడ 2 నుంచి 3 రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నందున వసతి కోసం ముందస్తు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.పాడి పశువులు ఎక్కడి నుండి కొనుగోలు చేస్తాం, ఎంతకు కొనుగోలు చేస్తాం,రవాణా కు అయ్యే ఖర్చు,భీమా వంటి సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ఒక్కో లబ్ధిదారులకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేయాలని, దీనికి అనుగుణంగా పాడి పశువుల కొనుగోలు ప్రాంతాలను గుర్తించాలని అన్నారు.జిల్లాలో ఉన్న వాతావరణం కు అలవాటు పడే పశువులను కొనుగోలు చేయాలని, పాడి పశువులు కొనుగోలులో నిర్దేశిత నిబంధనలను అధికారులు తూ.చ. తప్పకుండా పాటించాలని, రవాణా కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ డాక్టర్ పరిశీలించాలని,కొనుగోలు చేసిన ప్రతి పాడి పశువుకు భీమా సౌకర్యం కల్పించాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య,ఈడి ఎస్సీ కార్పొరేషన్ కే. నవీన్ బాబు, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ,గిరిజన సంక్షేమ శాఖ అధికారులు,ఎంపిడిఓలు,సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.




# ఆగస్టు 25, 26 న ఏఐయుకేఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- రాష్ట్ర నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు



**తిరుమలాయపాలెం, ఆగస్టు 22, ప్రజా జ్యోతి :** భూమిని నమ్ముకున్న వాడు ఎన్నటికీ చెడిపోడు అనేది పాతకాలపు నమ్మకంగా మారిపోయింది. గ్రామాలలో ఉంటూ భూమి పైనే ఆధారపడుతూ వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా బ్రతకటం ఒక శాపంగా పరిణమిస్తున్న రోజులు దాపురించాయి. రైతు సంక్షేమమే ధ్యేయంగా వారి అభ్యున్నతికి ఏమి చేయడానికైనా వెనకాడమని పాలక పార్టీలు, ప్రభుత్వాలు, నాయకులు ఎంత చెబుతున్నా రైతులకు చేయుత నిచ్చేందుకు ఎన్నో కార్యక్రమాలు పథకాలు చేపడుతున్నామని చెబుతున్నా రైతాంగ పరిస్థితుల్లో ఏమాత్రం మెరుగుదల కనపడకపోవడం బాధాకరమైన విషయం అని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభ 25, 26, ఆగస్టు 2025న మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న రైతు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని శుక్రవారం నాడు తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో రాయల వెంకటనారాయణ భవనంలో గోడ పోస్టర్ ఆవిష్కరణ చేసిన అనంతరం కమ్మ కోమటి నాగేశ్వరరావు మాట్లాడుతూ అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర ఖర్చులు ప్రతిపాదికన అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు (ఎం ఎస్ పి) నిర్ణయించాలని, ఎం ఎస్ పి కి చట్టబద్ధత కల్పించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) తో కలిసి పని చేస్తున్నదని రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2020లో సంవత్సరం పైగా ఢిల్లీలో ఎస్కేఎం ఆధ్వర్యంలో చరిత్రకమైన పోరాటం జరిగిందని. ఆ సందర్భంగా 1300 మంది రైతులు చనిపోయారని. పోరాట ఫలితాలు ప్రభుత్వం ఆ మూడు చట్టాలను రద్దు చేసుకున్నప్పటికీ, కార్పొరేట్ అనుకూల మైకంలో ఉన్న మోడీ ప్రభుత్వం మరో రూపంలో జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం తీసుకొచ్చిందని దీనికి వ్యతిరేకంగా కలిసి పోరాడుతామని నాగేశ్వరరావు అన్నారు. ఈ బహిరంగ సభకు కేచ్చల రంగారెడ్డి, మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు. ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య. ఏఐయుకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్. మహాసభలకు ముఖ్యఅతిథిగా జస్టిస్ చంద్రకుమార్. కేజీ రామచందర్. ఏఐయుకేఎస్ జాతీయ కన్వీనర్ విమల్ త్రివేది. టి యు సి రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ. ప్రముఖ అడ్వకేట్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు కామ్రేడ్ టీ దామోదర్ రావు. ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం కృష్ణ. ఏఐయుకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. రాము. టి యు సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం అన్వేష్. రామచందర్. శ్రీ వెంకటేష్ తదితరులు పాల్గొంటారు. సభానంతరం అరుణోదయ కళాకారులచే కళారూపాలు ఉంటాయి రైతాంగం అంతా పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని నాగేశ్వరరావు కోరారు. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు రేపాకుల శివలింగం. జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. సో మనపల్లి వెంకటేశ్వర్లు. పులుగుజ్జు వెంకటస్వామి. ఆరంపల్ల వెంకన్న. బానోత్ శంకర్. వడ్లమూడి వెంకయ్య.మీగడ సత్యం. నామ శ్రీను. గోపయ్య. బోసు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల జాతర

- జిల్లా అడిషనల్ డిఆర్డిఓ బి శిరీష





**తిరుమలాయపాలెం, ఆగస్టు 22, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం నందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనుల జాతర కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా అడిషనల్ డిఆర్డిఓ బి శిరీష ఘనంగా నిర్వహించడం జరిగింది. శిరీష గ్రామ సభలో మాట్లాడుతూ 5ఎకరాలు లోపు ఉన్న ప్రతి రైతు ఉపాధి హామీ పథకం లో లబ్ది పొందడానికి, కోళ్ల ఫారాలు, క్యాటిల్ షెడ్ లాంటి వి వర్తిస్తాయని, ఆయిల్ పాం, మామిడి, డ్రాగన్ ఫ్రూట్, సపోటా లాంటి పంటలను సాగు చేసుకోవడానికి అర్హులు అని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత సంవత్సరంలో మండలంలో ఈ పథకం క్రింద మంజూరైన పనులు, వాటిలో పూర్తయిన పనులు, ఇంకను పూర్తి కావాల్సిన పనులకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామసభలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పూర్తి అయిన పనులను ప్రారంభించుకోవడం, కొత్త పనులకు భూమి పూజ చేసుకొని ప్రారంభించుకోవడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తదనానంతరం డిఆర్డిఓ బి శిరీష పనుల జాతర లో భాగంగా వారి చేతుల మీదుగా తిరుమలాయపాలెంలో ఒక కోళ్ల ఫారం ను, పిండిప్రోలు గ్రామంలో ఒక క్యాటల్ షెడ్ను, కమ్యూనిటీ టాయిలెట్ బ్లాకు, సంత ప్రదేశంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, పిఆర్ ఏఈ ప్రఫుల్, ఏపీవో నరసింహారావు, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు రాము, సుజాత, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.